# చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్**
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 15వ ఆగస్టు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిందని, ఈ రోజు ప్రతి భారతీయుడికి గర్వకారణమని లయన్స్ సభ్యులు తెలిపారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూ వంటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని, రాజ్యాంగాన్ని గౌరవించాలని, పర్యావరణాన్ని కాపాడుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. "దేశం మనకు ఏమిచ్చిందని కాదు దేశానికి మనం ఏమి చేయగలమని ఆలోచిద్దాం"బి అనే నినాదంతో కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చేగుంట ప్రెసిడెంట్ రజనకు రామచంద్రం, సెక్రటరీ బుర్కా



నాగరాజు, ట్రెజరర్ దుర్గం అనిల్ కుమార్, డిస్ట్రిక్ సెక్రటరీ ఆకుల సుఖేందర్, డిస్ట్రిక్ చైర్పర్సన్లు దాసోజు వీరబ్రహ్మం, స్వర్గం సిద్ధిరాములు, మంచికట్ల శ్రీనివాస్, క్లబ్ డిస్ట్రిక్ చైర్పర్సన్ ఒంటరి రాంరెడ్డి, డైరెక్టర్లు తుమ్మ శ్రీనివాస్, శంభుని శ్రీనివాస్, తోడుపునూరి నాగరాజు, సభ్యులు ఆకుల సంజీవ్, పులబోయిన రవికుమార్, గుండ్ల సంపత్, గొట్టాల నరేష్ పాల్గొన్నారు.

# విద్యాబుద్ధులు నేర్పిన బడికి సర్పంచ్ కానుక - మొదటి నెల వేతనం విరాళం




**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం వడియారం గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ మానవత్వం చాటుకున్నారు. తన మొదటి నెల సర్పంచ్ వేతనం 6,500 ను తాను చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వడియారం కు విరాళంగా అందజేశారు."విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు ఎంత తిరిగి ఇచ్చినా తక్కువే" అని సర్పంచ్ అన్నారు. పాఠశాల హెచ్ ఎం లీలావతి ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చొరవను అభినందించారు.

# చేగుంట మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా





**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, పీహెచ్ సి , వ్యవసాయ, విద్యా శాఖలతో సహా అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి మహానేతలకు నివాళులు అర్పించారు.చేగుంట తాసిల్దార్ బాల్ లక్ష్మి తాసిల్దార్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని అధికారులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం పిల్లలకు నోట్ బుక్స్ పెన్స్ బహుమతిగా ఇచ్చారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద కూడా సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకల్లో పాల్గొన్నారు. సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలునిర్వ హించారు.మొత్తంగా చేగుంట మండలమంతా దేశభక్తి ఉత్సాహంతో జాతీయ పండుగను జరుపుకుంది.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండా ఆవిష్కరించిన దంగేటి సత్యనారాయణ



**అమీన్ పూర్, ఆగస్టు 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని కేజీఆర్ సర్కిల్ వద్ద గల సత్య స్పోర్ట్స్ సెంటర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రముఖులు దంగేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా దంగేటి సత్యనారాయణ మాట్లాడుతూ... మన భారతదేశానికి స్వాతంత్ర్య సిద్ధించడం వెనుక ఎంతో మంది మహనీయుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని గుర్తుచేశారు. జాతి కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుతూ యువత దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విష్ణుమూర్తి, నరేంద్రబాబు, సాంబశివరావు,స్థానిక ప్రజలు, క్రీడాకారులు పలువురు ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు.

# బీరంగూడ సాయి కృపా కాలనీ బ్లూమ్ నెస్ట్ ప్రైమరీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరియు ఉచిత వైద్య శిబిరం





**అమీన్ పూర్,ఆగస్టు 15 :(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఈరోజు భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా... సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ పరిధిలోని, సాయి కృపా కాలనీలో ఉన్న 'బ్లూమ్ నెస్ట్ ప్రైమరీ పాఠశాల' ఆధ్వర్యంలో, తిరుమల హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఒక ప్రత్యేక ఉచిత మెగా హెల్త్ క్యాంప్ అత్యంత ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ మరియు చైర్మన్ విద్యా మీడియాతో మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే మనందరి బాధ్యత అని తెలిపారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, పిల్లలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఆరోగ్యంగా ఉంటేనే దేశం బలపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రత్యేక దినం సందర్భంగా విద్యార్థుల్లో మరియు కుటుంబాలలో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకే ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో తిరుమల హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ తిరుమల్ రావు గారు, డాక్టర్ శర్మ గారు మరియు వారి వైద్య బృందం పాల్గొని విద్యార్థులకు, సిబ్బందికి మరియు స్థానికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న పెడియాట్రిషియన్ డాక్టర్ శివ, అలాగే జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్, తిరుమల హాస్పిటల్ మేనేజర్ శర్మ మాట్లాడుతూ... "ఈ క్యాంప్‌లో ప్రత్యేకంగా పిల్లల ఎత్తు, బరువు, శారీరక ఎదుగుదల వంటి అంశాలను పరిశీలిస్తున్నాము. పిల్లలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని తనిఖీ చేసి, వాటిని అధిగమించడానికి తల్లిదండ్రులకు తగిన గైడెన్స్ ఇస్తున్నాము. పిల్లల భవిష్యత్తుకు మంచి ఆరోగ్యం ఎంతో ముఖ్యం" అని తెలిపారు.ప్రస్తుత దైనందిన జీవితంలో పెద్దలలో షుగర్ (డయాబెటిస్), బీపీ (రక్తపోటు) వంటి సమస్యలు సర్వసాధారణమైపోయాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ఈ క్యాంప్‌కు వచ్చిన తల్లిదండ్రులకు పరీక్షలు నిర్వహించి, ముందు జాగ్రత్తగా ఎలాంటి మందులు వాడాలో మరియు ఎలాంటి జీవనశైలి పాటించాలో సలహాలు ఇస్తున్నాము. ప్రజలకు ఎటువంటి వైద్య సహాయం కావాలన్నా తిరుమల హాస్పిటల్ ఎప్పుడూ ముందుంటుంది" అని వెల్లడించారు.పిల్లల కోసం: విద్యార్థుల ఎత్తు, బరువు తదితర శారీరక ప్రమాణాలను పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేశారు. పెద్దల కోసం (తల్లిదండ్రులు): షుగర్, బీపీ వంటి సాధారణ ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని పరీక్షలు నిర్వహించి తగిన మందులు మరియు వైద్య సలహాలు అందజేశారు.ఇప్పటివరకు దాదాపు 20 మందికి పైగా పిల్లలు, అంతే సంఖ్యలో తల్లిదండ్రులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావ ంతో పనిచేస్తున్న తిరుమల హాస్పిటల్ ఎల్లప్పుడూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుంటుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి హెల్త్ క్యాంప్‌లను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుధా,పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు బ్లూమ్ నెస్ట్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా చేగుంట ఏఎంసి లో జెండా ఆవిష్కరణ



**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్**
చేగుంట 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో కలిసి ఏఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యాలయాన్ని త్రివర్ణ పతాకాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు కాశబోయిన శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, మొజామిల్, రఫీ, లక్ష్మన్ సెట్, ఫకీర్ నాయక్, రమేశ్, మండల సీనియర్ నాయకులు కౌంశెట్టి సతీష్, నలీల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేగుంట జూనియర్ కళాశాలలో 10 కంప్యూటర్లు ఇస్తామని హామీ - శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కళాశాలను నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్యతో పాటు వసతులు కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందేలా కళాశాలకు 10 కంప్యూటర్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన మరిన్ని సదుపాయాలు మంత్రితో మాట్లాడి



తీసుకొస్తానని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి, జిల్లా కాంగ్రెస్



జనరల్ సెక్రటరీ రాజగౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చేగుంట ప్యాక్స్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చేగుంట ఆగస్టు 15 మెదక్ టుడే న్యూస్** చేగుంట 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం కార్యాలయంలోజాతీయ పతాకాన్నిఘనంగా ఆవిష్కరించారు.కార్యాలయాన్ని త్రివర్ణ పతాకాలు, బెలూన్లతో అలంకరించారు. కార్యక్రమంలో అందరూ జాతీయ గీతం ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. దేశ సమైక్యతను కాపాడుకోవాలని, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం సంఘ సభ్యులకు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి జ్ఞాపికలు అందజేశారు.ఈకార్యక్రమంలోప్యాక్స్ అధ్యక్షులు బోనగిరి బాగులు, డైరెక్టర్లు అయిత రఘురాములు, స్వర్గం సిద్ధిరాములు, కుమ్మరి రాములు, సత్యనారాయణ, చిన్న రాజయ్య, గుండ్ల రమేష్, వడ్ల మోహన్, కుమార్, చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు, సంఘ సభ్యులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ పతాకావిష్కరణలో అధికారుల నిర్లక్ష్యం!

**-కిందికి దించి.. పైకి ఎగురవేత!**
**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానమా?**
**-కస్తూర్బా పాఠశాల, వ్యవసాయ శాఖ కార్యాలయంలోనూ ఇదే తీరు**





**పాపన్నపేట,ఆగస్టు,15, మెదక్ టుడే న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాపన్నపేటలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణలో అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ జెండాను ముందుగా కిందికి దించి అనంతరం పైకి. ఎగరవేసి,ఇదే తరహాలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలోనూ జాతీయ పతాకావిష్కరణ విషయంలో అధికారులు కనీస నిబంధనలు, సంప్రదాయాలను పాటించకపోవడం పై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ పతాకానికి గౌరవం దక్కేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ పతాకావిష్కరణ



**పాపన్నపేట,ఆగస్టు,15, మెదక్ టుడే న్యూస్:** 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పాపన్నపేటలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాపన్నపేటలో సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,ఎంపీడీఓ కార్యాలయంలో డిఎల్ పివో యాదయ్య,వ్యవసాయ శాఖ కార్యాలయం పైన ఏవో శ్రీనివాస రాజు, తాసిల్దార్ కార్యాలయం పైన సతీష్ కుమార్,ఠాణాలో ఎస్సై శ్రీనివాస్ గౌడ్,వ్యవసాయ సహకార సంఘం సొసైటీ వద్ద చైర్మన్ మల్లేశం,జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ నర్సింలు,ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థాన కార్యాలయం వద్ద సిబ్బంది,చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ కొడపాకవిఠల్,కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

# అమీన్‌పూర్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.




**అమీన్‌పూర్, ఆగస్టు 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా మరియు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా అమీన్‌పూర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు పాఠశాలలు, వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..”స్వాతంత్ర్యం మనకు సులభంగా రాలేదు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా వాయువులు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. నేటి యువత దేశ భక్తిని అలవర్చుకుంటూ, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుతూ భావితరాలకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది.”అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్,కొల్లూరు యాదగిరి, తలారి రాములు, దాసు యాదవ్, యూనిస్ , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొల్చారం ఆగస్టు 15( మెదక్ టుడే న్యూస్ ):**
మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ అధికారి (ఏవో) కార్యాలయం, ఎంఈవో కార్యాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ చారి మాట్లాడుతూ.. నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమేనని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకుని గౌరవించాలని పేర్కొన్నారు.
మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల



ఆశయాలు, అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో



ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏవో, ఎంఈవోతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పటాన్‌చెరు మార్కెట్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి శివానందం**
**- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి: శివానందం**

**పటాన్‌చెరు, ఆగస్టు 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి శివానందం ఆధ్వర్యంలో, పాలకమండలి సభ్యుల పూర్ణ సహకారంతో ఈ వేడుకలు వేడుకగా సాగాయి.ఈ సందర్భంగా చైర్మన్ ఏపూరి శివానందం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో




మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశ



అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులు, మార్కెట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, స్థానిక వ్యాపారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు.

# రామచంద్రాపురంలో ఘనంగా జెండా ఆవిష్కరణ: జాతిని ఉద్దేశించి ప్రసంగించిన బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్!




**రామచంద్రాపురం, ఆగస్టు 15(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం 268వ డివిజన్ బీజేపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. ఈ వేడుకల్లో భాగంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించి, జాతిని ఉద్దేశించి ఉద్వేగభరితమైన ప్రసంగం



చేశారు.ఈ సందర్భంగా ఎన్. నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.స్వాతంత్ర్య స్ఫూర్తి: “స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన త్యాగధనుల స్మరణ మనలో నూతన ఉత్తేజాన్ని నింపుతుంది. నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా వాయువు వెనుక ఎంతో మంది గొప్ప నాయకుల రక్తతర్పణం ఉంది,” అని నర్సింగ్ గౌడ్ గుర్తు చేశారు. దేశ ప్రగతిలో భాగస్వామ్యం: “దేశం కేవలం ప్రభుత్వం వల్లనే కాదు, ప్రతి పౌరుడి బాధ్యతాయుతమైన ప్రవర్తన వల్లనే అభివృద్ధి చెందుతుంది. సామాజిక బాధ్యతతో కూడిన దేశభక్తిని మనం అలవరచుకోవాలి,” అని ఆయన పిలుపునిచ్చారు. ఐక్యతే మన బలం: “కులాలు, మతాలకతీతంగా దేశం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయడమే నిజమైన నివాళి. ప్రధాని మోదీ గారి సారథ్యంలో భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది, ఈ ప్రయాణంలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలి,” అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు నరేందర్ రెడ్డి, పద్మావతి, బసమ్మ, రవి యాదవ్, శ్రీశైలం, తోపా రాజు,మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేశారు. చివరగా, అందరూ దేశభక్తి నినాదాలతో కార్యాలయాన్ని హోరెత్తించారు.

# అమీన్‌పూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌తో కలిసి జెండా ఆవిష్కరించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**

**అమీన్‌పూర్, ఆగస్టు 15 :(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా మరియు దేశభక్తి భావనలతో నిండిన వాతావరణంలో జరిగాయి. ఇందులో భాగంగా అమీన్‌పూర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌తో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం బీరంగూడ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వివిధ కాలనీల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి, వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. దేశం కోసం ఎంతోమంది మహానుభావులు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనం ఈ స్వాతంత్ర్య వేడుకలను ఇంత ఘనంగా జరుపుకోగలుగుతున్నామని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయ సాధనకు యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. దేశభక్తిని పెంపొందించుకుంటూ సమాజ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు, జిహెచ్ఎంసి సిబ్బంది మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన మహిళా జర్నలిస్ట్

●హబ్సిగూడ పన్నీర్ వ్యవహారంపై న్యాయం చేయాలని వేడుకోలు

●మాఫియా దాడి చేసిందని ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

●కల్తీని వెలుగులోకి తెస్తే జర్నలిస్టులదే నేరమా.?

●అక్రమాలు చేసిన వాళ్లు హాయిగా తిరిగే స్వేచ్ఛ ఉంటే అక్రమాలు ఆగేది ఎలా.?

●ఉన్నత అధికారులు ఉక్కుపాదం అంటారు, కిందిస్థాయి అధికారులు రెడ్ కార్పెట్ వేస్తే ఉక్కు పాదం సాధ్యమేనా.?




**హైదరాబాద్( )** కల్తీ ఆహార పదార్థాల వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన మహిళా జర్నలిస్టుపై దాడి జరిగిందని, అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులను ఆశ్రయించినా తగిన న్యాయం జరగలేదని ఆరోపిస్తూ బాధిత మహిళ జర్నలిస్టు మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లో పన్నీర్ ప్యాకింగ్‌కు సంబంధించిన వ్యవహారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమయంలో తమపై దాడి జరిగిందని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఓయూ పోలీసులు తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**కల్తీని అడ్డుకోవడం నేరమా.**

ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే కల్తీ ఆహార పదార్థాలపై సమాచారం సేకరించి, కన్ఫర్మేషన్ చేసుకొని, సంబంధిత



మహిళా జర్నలిస్టు నుండి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్న దృశ్యం



మహిళా జర్నలిస్టుపై దాడికి తెగపడ్డ దృశ్యం

అధికారులకు తెలియజేయడం జర్నలిస్టుల బాధ్యత కాదా.? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు డిజిపి, కమిషనర్లు, ఉన్నత అధికారులు కల్తీ ఆహారంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తుండగా, మరోవైపు అదే అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై కేసులు నమోదవుతున్నాయనే ఆరోపణలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు.

**దాడి చేసిన వారెవరు.? కేసులు ఎవరిపై.?**

తమపై దాడి చేసిన ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, ఆ వీడియోలను పరిశీలిస్తే అసలు ఘటనలో ఎవరి పాత్ర ఏమిటన్నది స్పష్టమవుతుందని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. మాఫియా కు సంబంధించిన వాళ్లు తమపై దాడి చేసి, మహిళా జర్నలిస్టుపై దాడితో పాటు సెల్ఫోన్ లాక్కొని, అత్యంత అసభ్య పదజాలాలతో దూషించి వారిని అక్కడి నుండి తోసివేసిన దృశ్యాలు వీడియోలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ దాడికి గురైన తమ ఫిర్యాదు, అందుబాటులో ఉన్న వీడియో ఆధారాలు, ఇతర వాస్తవాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే జర్నలిస్టులపైనే ఆగమేఘాల మీద కేసులు పెట్టడం ఏ విధమైన న్యాయమని ప్రశ్నిస్తున్నారు.

**అక్రమార్కులకు అండగా మారుతుందా.?**

కల్తీ ఆహార పదార్థాలపై సమాచారం ఇచ్చేవారిని, వాటిని వెలుగులోకి తీసుకువచ్చేవారిని అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తే మాఫియాలకు, అక్రమార్కులకు మరింత ధైర్యం చేకూరే ప్రమాదం ఉందని దీనిపై వెంటనే హైదరాబాద్ సిపి, డిజిపి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే అక్రమాలు చేసే మాఫియాలు మరింత రిచిపోయే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. జర్నలిస్టులపై విచారణ చేయకుండా ఆగమేఘాల మీద కేసులు పెట్టడం కొనసాగితే భవిష్యత్తులో కల్తీ వ్యాపారాలపై సమాచారం బయటకు తీసుకురావడానికి ఎవరు ముందుకు వస్తారో ఉన్నత అధికారులు, ప్రభుత్వమే ఆలోచించాలి.

**పైస్థాయిలో ఉక్కుపాదం.. కిందిస్థాయిలో రెడ్‌కార్పెట్.?**

హైదరాబాద్‌లో కల్తీ ఆహార పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులు పదేపదే హెచ్చరిస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఎందుకు కనిపిస్తున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు విరుద్ధంగా, విలువ ఇవ్వకుండా కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కల్తీ ఆహార మాఫియాను ఎలా కట్టడి చేస్తారని ప్రశ్నిస్తున్నారు.

**డీజీపీ, హైదరాబాద్ సీపీ జోక్యం చేసుకోవాలి**

హబ్సిగూడ లో జర్నలిస్టులపై పన్నీర్ మాఫియా దాడి ఘటనపై డీజీపీ, హైదరాబాద్ సీపీ పూర్తిస్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. దాడి ఘటన, పోలీసులకు చేసిన ఫిర్యాదులు, నమోదైన కేసులు, అందుబాటులో ఉన్న వీడియోలు తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దాడికి పాల్పడిన వారెవరైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులపై నమోదైన కేసులను కూడా నిష్పక్షపాతంగా పునఃపరిశీలించాలని కోరుతున్నారు.

మానవహక్కుల కమిషన్‌కు కీలక విజ్ఞప్తితమ హక్కులకు భంగం కలిగిందని ఆరోపిస్తూ మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన జర్నలిస్టులు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మనవ హక్కుల కమిషన్ లో ఏ శాఖపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి.?మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించే బాధితుల్లో ఏ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయో ప్రభుత్వం విశ్లేషించాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాల నేతలు సూచించారు. ఒకే శాఖపై పదేపదే ఫిర్యాదులు వస్తున్నట్లయితే ఆ శాఖ పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టి లోపాలను సరిదిద్దాలని కోరారు.కల్తీ ఆహారం ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, దానిపై సమాచారం ఇచ్చే వ్యక్తులపై దాడి చేసి, భయపెట్టే వాతావరణం ఏర్పడితే ప్రజారోగ్యమే ప్రమాదంలో పడుతుందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు.

**కల్తీ మాఫియాపై ఉక్కుపాదం, జర్నలిస్టులపై కాదు**
**అవినీతి,అక్రమార్కులపై చట్టం తన పని చేయాలే తప్ప, అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెచ్చిన వారిని నిందితులుగా నిలబెట్టకూడదని ప్రజలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.**

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నర్వ ఆగస్టు 15**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామం లో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు.దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు,త్యాగాలు మరువలేనివన్నారు.ఈ కార్యక్రమం సర్పంచు పి శశికళ రవి కుమార్,ఉప సర్పంచు మ్యాతరి గోపాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాయల్ హెన్నా,ఉపాధ్యాయురాలు రాధా రాణి,గ్రామ పెద్దలు కే ఎన్ స్వామి,సత్యారెడ్డి,ఖాజా మైనోద్దీన్,ఎన్ వెంకటేష్,జబ్బార్,తాతప్ప గౌడ్ ,పిఆనంద్,బి రవి కుమార్,వార్డు సభ్యులు గడ్డ మీది శ్రీను,అజయ్,హోటల్ ఖాజా,పింజరి ఖాసిం,నర్సన్ గౌడ్,నౌసు వెంకటయ్య,ఏసేపు,నర్సన్,మేస్త్రి ఆనంద్,చెన్నప్ప,మైబు,నౌసు అంజన్న,నాని పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**దౌల్తాబాద్ ఆగష్టు 15**

80 వ స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని శనివారం దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా వాడ వాడల జాతీయ జెండా రెపరెపలాడింది. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. దౌల్తాబాద్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో అఫ్జలొద్దిన్,తాహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ చంద్రశేఖర రావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ అరుణ్ కుమార్,మండల వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి గజ్జేల కనకరాజు, ఐకెపి కార్యాలయం వద్ద ఏపిఎం మహిపాల్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జనగామ మల్లారెడ్డి,గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు












ముచ్చమర్రి అనురాధ రమేష్,మద్దెల వనజ స్వామి, గజ్వేల్ దుర్గేష్, బొక్కల నాగరాజు, పంజా స్వామి, అంగన్వాడి సెంటర్ ల వద్ద అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు , కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జహీరుద్దీన్, ఎంపీఓ గఫూర్ కాద్రి, ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల స్వామి,మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, నాయకులు కర్నాల శ్రీనివాసరావు, ఆది మల్లికార్జున్, అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ టి ఆర్ ఎస్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు.

**- జాతీయ జెండా ఆవిష్కరించిన పటాన్ చెరు పార్టీ ఇంచార్జ్ తుమ్మల చంద్రశేఖర రెడ్డి**






**అమీన్ పూర్ ఆగస్టు 15:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోనిఅమీన్ పూర్ జీహెచ్ఎంసి పరిధిలో బీరంగూడ టి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా మరియు ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో పటాన్చెరు టి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మల చంద్రశేఖర రెడ్డి ప్రధాన అతిథిగా విచ్చేసి, పార్టీ శ్రేణులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు, సమరయోధుల త్యాగాలను తుమ్మల చంద్రశేఖర రెడ్డి స్మరించుకున్నారు. దేశ ప్రజలందరూ ఐక్యతతో, శాంతియుత మార్గంలో ముందుకు సాగినప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు నెరవేరుతాయని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

## క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది బొత్త రాములు సర్పంచ్

**తుర్కపల్లి, ఆగస్టు 15**



తురకపల్లి మండలం గంధమల్ల గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామంలో యువకులకు క్రికెట్ క్రీడా క్రీడోత్సవాలను సర్పంచ్ బొత్త రాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతాయని అన్నారు. చదువులతోపాటు యువకులు, విద్యార్థులు క్రీడల్లో రాణించి రాబోవు కాలంలో మంచి క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని అన్నారు .అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు పారితోషికాన్ని అందజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి ధార మహేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జింకల ఎల్లేష్ యాదవ్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకూబ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..